'అలా చూడండి. చందమామ నందికోవాలని అలలు లేస్తూ, పడుతూ.'

'ఊహుఁ చూడను. నిన్నే చూస్తాను. నీ నీలాలు ముంగురులనే, అరచందమామలాటి నుదురునే చూస్తాను. నీ చెక్కుటద్దాలను, సంపంగి నాసికను, ముత్యాల వల్వరసను, శంఖంలాంటి మెడను, మెడక్రింది...'

'మూడ్డురు గని లేవండి. హాస్టల్లో మీల్స్ టైం అవ్వొస్తున్నది.'

'భోజనం లేకపోతేనేం ? నిద్ర లేకపోతేనేం ? నా శరీరాన్ని తాకుతూ నీ శరీరం, నా ముఖాన్ని తగులుతూ నీ చీర చెంగు, నన్ను మత్తెక్కిస్తూ నీ జడలో మల్లెలు.'

'భోజనం, నిద్ర మాని; ప్రేమ తిని బ్రతికే మహత్తర వ్యక్తులను నే నెప్పుడూ చూడలేదు. రాత్రి రూమ్‌కి చేరకపోతే వార్డెన్ సస్పెండ్ చేస్తుందన్న భయంగాని లేకపోయినట్లయితే...'

'వద్దు. వద్దు. పోదాం పద రాణీ!'

'ఏంరా యింకా ఎంతసేపు ఆలోచిస్తావు ?' ఉరిమినట్టున్న తండ్రి కంఠం చెవులనే కాక, హృదయాన్ని తాకగా ఉలికిపడ్డాడు మూర్తి.

'నేను రాణీని...' మాట పూర్తవలేదు.

'చెప్పావు కదా. నువ్వు రాణీని ప్రేమిస్తున్నావు. అంతేనా ?'

అంతే! అంతే!

ఐనా 'ప్రేమ' అన్న పదం అంత దారుణంగా, అపహాస్యంగా పలకాలా ?

'ఆఖరుసారి చెప్తున్నాను.'

ఆఖరుగా, మిగిలిన ఆశలన్నీ ఏకమై,

ఏమిటేమిటి చెప్తారు.

ఏ తీర్పు యిస్తారు.

దండ వేయిస్తారా.

దండన విధిస్తారా.

'వీల్లేదు.'

ఎందుకు వీల్లేదు ?

మీరేమన్నా మాట్లాడక పోట్లాడక వూరుకుంటున్నాననా?

'ఎవర్నడిగి ప్రేమించేవు?'

ఎవర్నడిగి నాకీ సంబంధం కుదిర్చారు.

ఎవ్వడిగి నన్ను కన్నారా;

మిమ్మల్నడిగి నే ప్రేమించడానికి?

'ప్రేమట! ప్రే...మ!'

పిచ్చిట!



పెర్రి!

రాణిని వదిలి రోహిణి నెత్తిమీద జీల కర్ర, బెల్లం పెడితే పెళ్ళవుతుందా?

ముళ్ళు మూడూ వేస్తే మనువు కుదిరి నట్టేనా?

చెప్పేస్తున్నవాడికీ, చెప్పిస్తున్న వాళ్ళకీ అర్థం తెలియని మంత్రాలు మనసుల్ని మార్చేస్తాయా? మాడుస్తాయి.

నూరేళ్ళ జీవితం—నూరేళ్ళ జీమూతం అవుతుంది.

ఆడినంతే.

పెళ్ళాడినంతే.

వీడను,

నా రాణీ చెయ్యి వీడను.

'ఎందుకురా వాడినలా కసురుతావు? వాడేమన్నాడనీ! క్షురతనంకొద్దీ ఎవర్నో ప్రేమించానన్నాడు తప్ప నువ్వు కుదిర్చిన పిల్లను పెళ్ళాడనన్నాడా?'

అమ్మో, మావయ్యా!

ఎంత జాలి నా పైన.

ఏమిచేతు నికపైన.

'చుక్కల సాక్షిగా, ఈ పచ్చిక తోడుగా, వెందువెన్నెల సాక్షిగా చెప్తున్నాను. రాణీ నీవే నేను, నేనే నీవు. నీకోసం తొలి జన్మలో పురూరవుడినై, మరు జన్మలో రోమియోనై, ఆ పిమ్మట మజ్నూనై...'

నవ్వకు, నవ్వకు రాణీ.

నవ్వుల కత్తుల్ని నాపై రువ్వకు.

కలకంఠి అమ్మ కంట కన్నీరొలికింది.

ప్రళయకాల రుద్రుడు నాన్న నిశలాగ్ని రగిలించి.

కరుణతో మావయ్య నా మెడకి పూల తాడు బిగించాడు.

అందుకని—

బిద శిల చేసుకొని,

వచ్చే జన్మ వరకూ నీకోసం...

'మౌనం అర్ధాంగీకారం. కానీ బావా! ఊc తీసుకురావే విశ్వయ తాంబూలాలు.'

* * *

'బావా!

దిక్కుమాలిన జీవితం నీది.

నా జీవితమూ అలాగే చేద్దామని చూస్తే నరుకోలేదు.

కభలేఖలకి పసుపు బొట్లు పెడుతుంటే అమ్మ, నాన్న కవర్లమీద ఎడ్రస్‌లు రాస్తూ—'ఎంత గుణపాడు గుంట వెధవ. ప్రేమ, ప్రేమాని, రాణిట. వీడితోటే ప్రెస్సే వస్తుందట. ప్రేమించుకున్నారట. దాన్నే పెళ్ళాడాలని. వాడి నాయన 'ఒక్క కసురు కసిరేసరికి అంతా గుప్‌చుప్.' అన్నారు. అంతే కాదు. 'మువ్వా కన్నావో కూతుర్ని ఏతి అంటే పెళి అంటూ' అని కూడా అమ్మని వేళ్ళాకా చేస్తుంటే — నేను తలుపు చాటునుంచి గదిలోకొచ్చి నిక్కచ్చిగా చెప్పేసాను—నిన్ను పెళ్ళాడను గాక పెళ్ళాడనని. చాలా గొడవైనా ఆఖరికి నా మాటే ఒప్పుకున్నారు.

బావా ఏం అనుకోకు. నిన్ను పెళ్ళాడలేను.

# ఇటాలియన్ మిల్లెట్ హల్వా

'ఇటాలియన్ మిల్లెట్' అంటే 'కొర్రలు'. ఈ కొర్రలను బాగా ఎండించి దంచి, చెరగాలి. అప్పుడు బియ్యం లాంటివి వస్తాయి. ఆ బియ్యంతో తయారవుతున్న హల్వాయే మిల్లెట్‌హల్వా!

కావలసినవి:—

ఇటాలియన్ మిల్లెట్ బియ్యం 300 గ్రాములు.

| | |
|---|---|
| పంచదార | —1000 గ్రాములు. |
| పాలు | —ఒక లీటరు. |
| ఏలకులు | —6, లేక 7. |
| కిస్‌మిస్‌లు | —10 గ్రాములు. |

తయారుచేసే పద్ధతి.—

పాలను మందంగా ఉన్న గిన్నెలో పోసి బాగా మరుగ బెట్టాలి. బాగా మరుగుతున్న పాలల్లో కొర్రబియ్యాన్ని పోస్తూ కలపాలి. అలా కలపక పోవడం వల్ల వెంటనే అడుగంటే ప్రమాదముంది!. పాలల్లో బియ్యం బాగా ఉడికిన తర్వాత పంచదార కూడాపోయాలి. కాస్త దగ్గిర పడిన తర్వాత ఏంకలపాడి, కిస్‌మిస్‌లు కూడావేసి కలియగలపాలి. ఆ తర్వాత వెడల్పయిన స్టీలు పళ్ళానికి లోపలనెయ్యిబాగారాసి ఈ హల్వాను దాన్లో పొయ్యాలి. సమంగాజేసి ఆరడానికి ముందే కత్తితో ఇష్టం వచ్చిన సైజులో ముక్కలు కోయాలి. గట్టిపడిన తర్వాత ముక్కలు తీసుకుని తినవచ్చు.

తినడానికి చాలా రుచికరంగా ఉండే ఈ హల్వావలస శరీరంలోని కఫ, వాత. పైత్యములు హరించిపోతాయి. కాస్త వేడిపుట్టించి జరరదీప్తినిస్తుంది. 'ఇటాలియన్ మిల్లెట్ హల్వా'

— మూర్తిశ్రీ జయసౌజన్య

చెందుకంటే—

నీ మనసంతా పరాధీనమై వుండగా నాతో సుఖంగా కాపురం చెయ్యలేవు.

ఒకవేళ అంతా మరచిపోయి నన్ను సుఖపెట్టి నువ్వు సుఖపడగలవన్న భావం నీకుంటే—నీలాటివాడిని ఈ జన్మకి నమ్మలేను. నమ్మి తాళి కట్టించుకోలేను.

అందుకని—

ఎవరో ఆ రాణీ దగ్గరకే వెళ్ళి క్షమాపణ చెప్పుకుని తప్పు దిద్దుకో. ధైర్యంగా నిలబడి ఆమెనే పెళ్ళాడు.'

'చదివావు కదా ఉత్తరం. రోహిణి మొదట్నుంచీ అంతే రాణీ. అన్ని అడ్డంకులూ తీరిపోయినట్టే. రోహిణీ ఎదురు తిరిగి నన్ను పెళ్ళాడననడంతో మా నాన్న అవమానం పొందినట్టు ఫీలై ఈ ముహూర్తానికే నాకు పెళ్లి చేసెయ్యాలని పట్టుదలగా వున్నారు. ఆయనే నీతో మాట్లాడి రమ్మని నన్ను పంపారు. అన్ని విషయాలూ మాట్లాడేందుకు మీ అమ్మనీ, నాన్ననీ ఒకసారి మా యింటికి వెళ్ళమని ఉత్తరం రాయి. ఇలా మన ప్రేమ సుఖాంతం అవుతుందనుకోలేదు. నిజంగా రోహిణికి మనం కృతజ్ఞులంగా వుండాలి.'

'నిజం చెప్పారు. రోహిణికి మనం కృతజ్ఞులంగా వుండాలి. ముఖ్యంగా నేను, పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా అంతరాత్మను మార్చేసుకునే వాళ్లతో నా జీవితం గడవకుండా కాపాడింది.

సర్దుకుపోవడమంత దుర్గుణం మరొకటి నాకు కనబడదు. అంతా అన్నిటా సర్దుకు పోతుంటే సృష్టి యీనాడిలా వుండేది కాదేమో కూడా!

గరికి వాలుగా తెరవాప వూర్పుని వాడేవడయినా తారసపడితే ఆనాడే పెళ్లి చేసుకుంటాను. ఏమా అమ్మా, నాన్నా మీ యింటికి రారు. ఆ ముహూర్తానికే మరో సంబంధం కుదుర్చుకోండి.'

మూర్తికి క్షణం జరిగినదంతా కల కాదు కదా అన్న అనుమానం వచ్చింది. కాదన్నట్టుగా ఇసుకలో రాణీ అడుగు జాడలు కనబడ్డాయి. ఎదురుగా అలలు లేస్తూ పడుతూ వుంది సముద్రం.

ఎన్నిసార్లు ఒడ్డుని ఢీకొని, పతనమైనా అలలు ఎదురు తిరుగుతునే వున్నాయి. 'సర్దుకుపోవు కాబోలు' అనుకున్నాడు మూర్తి. ఇంక అక్కడ నిలబడలేక విసవిసా అడుగులేస్తూ పోయాడు. ●